కాలనీవాసుల సమస్యలు పరిష్కరిస్తాం

ఎమ్మెల్యే జె.సి.అస్మిత్ రెడ్డి

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని కొండ కింద వీధి బుధవారం కాలనీ ప్రజలతో బుధవారం ఎమ్మెల్యే జె.సి.అస్మిత్ రెడ్డి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కారం చూపాలని అధికారులను సూచించారు. ప్రజలు డ్రైనేజీ, తాగునీరు, అంగన్ వాడ శాశ్వత భవనం నిర్మించాలని తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. కాలనీవాసుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రతాపరెడ్డి, ఎంపీడీవో వీర్రాజు ఈఓఆర్డి శశికళ, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య టీడీపీ మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ, టిడిపి నాయకులు రుద్రమ నాయుడు, తాంద్ర విక్రమ్, బీసీ సెల్ మండల కన్వీనర్ తీరం పురం నీలకంఠ విశ్వనాథ్ మాయకుంట్ల నారాయణస్వామి జనసేన మండల కన్వీనర్ సునీల్ కుమార్ బిజెపి మండల కార్యదర్శి వద్ది రాజశేఖర్ తెలుగు యువత నాయకుడు కోడూరు నిలకంఠారెడ్డి మండల సచివాలయ అధికారులు, టీడీపీ మండల కూటమి నాయకులు, పాల్గొన్నారు.

సీపీఐ శత జయంతి ఉత్సవాల నిర్వహణకు సమాయత్తం

డిసెంబర్ 11న అమరుల కుటుంబాల సన్మానం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : సీపీఐ శత వార్షికోత్సవాలను విజయవంతం, అమరుల కుటుం బాల సన్మాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సిపిఐ జిల్లా నాయకత్వం, కార్యకర్తలు శక్తివంతమైన సన్నాహాలు, పార్టీ నిధి వసూలు చేపట్టడం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, సహాయ కార్యదర్శి జె.రాజారెడ్డి తెలిపారు. మూడు రోజుల పాటు చేపట్టిన కార్యక్రమం పై బుధవారం వారు మాట్లాడుతూ అనంత అర్బన్, రాప్తాడు, శింగనమల నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు మూడు రోజుల పాటు లక్షలాది మందిని కలసి సిపిఐ వంద సంవత్సరాల పోరాట పటిమను వివరించడంతో ప్రజలు నుంచి మంచి స్పందన రావడం అభినందనీయమన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున, సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు, పి.రామకృష్ణ, రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్, అనంతపురం నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య,బి. రమణయ్య, జి.సంతోష్‌కుమార్, నగర సహాయ కార్యదర్శి వి.కృష్ణుడు, సిపిఐ జిల్లా సమితి సమితి సభ్యులు అలిపిరి, ఎలుట్ల నారాయణస్వామి, వరలక్ష్మి జె.రామాంజనేయులు, ఈడిగ ప్రసాద్, సుందర రాజు, మున్నా తదితరలు ప్రచార కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. అదేవిధంగా శింగనమల నియోజకవర్గ కార్యదర్శి తలారి నారాయణస్వామి నాయకులు బండి రామకృష్ణ, కౌలు రైతు సంఘం నాయకులు రామాంజనేయులు, బండారు రామాంజనేయులు, రాము, వెంకట రాముడు పలు కాలనీలు సిపిఐ నిధి వసూలు కార్యక్రమం నిర్వహించారు. రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి మేకల రమేష్, గొర్రెల, మేకల పెంపకందారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతలయ్య, రాప్తాడు నియోజకవర్గ సహాయ కార్యదర్శి వీళ్లపాల రామకృష్ణ, రూరల్ మండల కార్యదర్శి నరేష్, ఆత్మకూరు మండల కార్యదర్శి శివ, రాప్తాడు మండల కార్యదర్శి రవి. రూరల్ సహాయ కార్యదర్శి దుర్గాప్రసాదు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ధనుంజయ, చలపతి కళ్యాణదుర్గం రోడ్డు, బళ్ళారి రోడ్డు తదితర ప్రాంతాల్లో సిపిఐ నిధి వసూలు కార్యక్రమం చేపట్టారు.

ఇద్దరు చిన్నారులను కాటేసిన పాము..

తమ్ముడు మృతి.. అన్న పరిస్థితి విషమం

విశాలాంధ్ర- పెద్దవడుగూరు : నిద్రపోతున్న ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులను పాము కాటు వేయడంతో తమ్ముడు మృత్యువాత పడగా.అన్న ప్రాణాలతో పోరాడుతున్నాడు. ఈ ఘటన పెద్దవడుగూరు మండలం కండ్లగూడూరు లో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన అపర్ణ, వీరనారాయణస్వామి దంపతులకు శివరామరాజు, శివనారాయణ ఇద్దరు సంతానం. అన్నదమ్ముల్లో ఒకరు ఐదో తరగతి, మరొకరు నాలుగో తరగతి చదువున్నారు. మంగళవారం రాత్రి వారు నిద్రిస్తున్న సమయంలో ఓ పాము ఇంట్లోకి వచ్చి వారిని కాటేసింది. నిద్రమత్తులో ఆ చిన్నారులు గమనించ లేదు. కొంతసేపటి తర్వాత ఇద్దరూ విపరీతమైన నొప్పితో బాధపడుతుండటంతో ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొం దుతూ శివ నారాయణ మృతి చెందగా శివరామరాజు పరిస్థితి విషమంగా ఉంది. దీంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆస్పత్రికి తరలించారు. ఇద్దరు కుమారుల్లో ఒకరు మృతి చెందడం.. మరొకరు అపస్మారక స్థితిలో ఉండటంతో తల్లిదండ్రులు పడుతున్న రోదన స్థానికులను కలచివేసింది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుంది.

ఎమ్మెల్యే అమిలినేని

విశాలాంధ్ర-శెట్టూరు: రాష్ట్రంలో గత ప్రభుత్వంలో అధికారులు ఏ ఒక్కరు కూడా ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదు, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి ప్రతి అధికారి కూడా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు బుధవారం మండల పరిధిలో చిన్నంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రైతన్నా.. మీకోసం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలబడి వారికి అవసరమైన వ్యవ సాయ పరికరాలు, డ్రిప్పు, స్ప్రింక్లర్లు, పైపులు అన్ని సబ్సిడీ ద్వారా అందిస్తోందని, ఇప్పటికే రెండు విడతలు రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ నగదు జమ చేయడం జరిగిందని, ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి అరటి రైతులను కూడా ఆదుకుం టుంది తెలిపారు. నాణ్యమైన విత్తనాలు అందించే చిన్న పరిశ్రమ ఏర్పాటు చేయడానికి గ్రామానికి చెందిన తిమ్మక్క అనే మహిళా రైతుకు బ్యాంకు ద్వారా లోన్ ఇప్పిస్తామని, నా వంతుగా 50 వేల రూపాయలు అందిస్తానని హామీ ఇచ్చారు. బీటీపీ ప్రాజెక్టు కూడా ముఖ్యమంత్రి పూర్తి చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని గుర్తు చేశారు. ఆర్డీవో వసంత బాబు, ఏడి ఎల్లప్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి, సర్పంచ్ అనురాధ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు కుబేర్ యాదవ్, హనుమంత్ రెడ్డి, ఏవో వాసుకి రాణి, టిఆర్ తిప్పేస్వామి పాల్గొన్నారు.

రైతులు పిలిస్తే పలికేలా అందుబాటులో ఉండాలి

ఎమ్మెల్యే పరిటాల సునీత

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : రైతులు పిలిస్తే పలికే విధంగా వ్యవసాయశాఖ అధికారులు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండలం సనప గ్రామంలో ఆమె రైతన్నా-మీకోసం వర్క్ షాప్ రైతు సేవా కేంద్రం వద్ద కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతులకు ప్రభుత్వం గత ఏడాదిన్నరగా అందిస్తున్న పథకాల గురించి వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు పంచ సూత్రాలపై అధికారులు, శాస్త్రవేత్తలు అవగాహన కల్పిం చారు. ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మీ ప్రాంతంలో రైతు పంటల సాగు సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఏ పంట వస్తే ఎంత లాభం వచ్చింది, నష్టం జరిగితే ఎంత మేర ఉంది, ఇలాంటి అనేక అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలన్నారు. రైతుల చెప్పే అంశాలను బట్టి వచ్చే ఖరీఫ్, రబీ సీజన్లకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తారన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే లక్ష్యమన్నారు. చీనీ పంటకు తెగుళ్లు వచ్చి.. తొలిగించుకునే పరిస్థితి వచ్చిందని, ఏదైనా వైరస్ ప్రారంభ సమయం లోనే అధికారులు, శాస్త్రవేత్తలు తగిన సూచనలు చేస్తే ఇలా నష్టం జరిగే అవకాశం ఉండదన్నారు. ఈసారి అరటికి కూడా ధరలు లేకపోవడం బాధాకరమని.. రైతులు పంటలు సాగుచేసే ముందే ప్రణాళిక ఉండాలన్నారు. అధజకారుల చొరవ అవసరం అన్నారు.

జిల్లాలో కొత్తగా స్క్రబ్ టైఫస్ కేసులు నమోదు కాలేదు..

ఇంచార్జ్ డీఎంహెచ్వో విష్ణుమూర్తి

విశాలాంధ్ర అనంతపురం జిల్లాలో స్క్రబ్ టైఫస్ కేసులు నమోదు కాలేదు అని ఇంచార్జ్ డిఎంహెచ్వో డా.ఎస్. బి విష్ణుమూర్తి పేర్కొన్నారు. బుధవారం జిల్లా ఇంచార్జ్ జిల్లా వైద్యాధిక శాఖ అధికారి ఎస్.బి. విష్ణుమూర్తి, జిల్లా సర్వలెన్స్ ఇంచార్జ్ అధికారి సి.సురేందర్ రెడ్డి విశాలాంధ్రతో మాట్లా డుతూ... కొత్త వైరస్‌కు సం బంధించి 2025 జనవరిలో 4 నాలుగు కేసులు, ఫిబ్రవరిలో రెండు కేసులు నమోదైనప్పటికీ ఎటువంటి ప్రాణహాని కలగలేదన్నారు. ఆలమూరు, రాప్తాడు, గాండ్లపర్తి, మూడు అనంతపూర్ పరిధిలో కేసులు నమోదయాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇది స్క్రబ్ టైఫస్ అనే వ్యాధి ఓరిఇంటియా శిశుగమోషి బ్యాక్టీరియా వల్ల వస్తుందన్నారు. ఇది చిగ్గర్ అనే చిన్న పురుగు కాటు వల్ల సోకుతుంది అన్నారు. ఇది సాధారణంగా పొలాలు, గడ్డి, పొదలు, పశువుల కాటిళ్లు వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుంది. కాటు వేసిన చోట నల్ల మచ్చ ఏర్పడుతుందన్నారు. 5 రోజులకంటే ఎక్కువ జ్వరం రావడం, తలనొప్పి, శరీర నొప్పులు, శ్వాసలో ఇబ్బంది, బలహీన పడడం వీటి లక్షణాలని తెలిపారు. దీనిని నిర్ధారించుకోవడానికి రక్త పరీక్ష ఐ జి ఎం, ఎలీసా రక్త పరీక్ష చేయాలన్నారు. రక్త పరీక్షలో పాజిటివ్ వచ్చినప్పుడు డాక్టర్ ఇచ్చే డాక్సీసైక్లిన్ లేదా అజీత్రోమైసిన్ మందులతో పూర్తిగా నయం అవుతుందన్నారు. జ్వరం ఎక్కువ రోజులు ఉన్నవారు తక్షణమే వైద్యులను సంప్రదించాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలన్నారు జిల్లాలో ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని ఇది ప్రమాదకరమైన బ్యాక్టీరియా కాదని తెలిపారు.

డిప్యూటీ ఎంపీడీవోగా నందకుమార్

విశాలాంధ్ర-విడపనకల్లు : స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవోగా గుర్రం నందకుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన పిఆర్ విభాగంలో ఉండి ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కి పీఏ హోదాలో సమర్థవంతంగా విధులు నిర్వహించారు. మండల అభివృద్ధికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలందరికీ చేరేలా చూస్తానని పేర్కొన్నారు.

రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-నార్పల : మండల కేంద్రంలోని మసీదు కట్ట కాలనీ చెందిన కుళ్ళాయప్ప రైల్వే ట్రాక్‌పై బుధవారంఆత్మహత్యాయత్నం చేశాడు. అప్పులు తీర్చలేక రైలుకి ఎదురెళ్లి ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో కుళ్లాయప్పకి రెండు కాళ్లు పోయాయి. రైల్వే ట్రాక్ వద్ద పడి ఉండటం చూసి స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటన స్థలికి చేరుకుని హుటాహుటిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-పామిడి: మండలోని కాలాపురం, దేవరపల్లి, ఖాదరపేట, కటికిందపల్లి గ్రామపంచాయతీలలో జగనన్న ప్రైవేట్ మెడికల్ కాలేజీకి వ్యతిరేకంగా బుధవారం కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చుక్కలూరు దిలీప్ రెడ్డి, మండల కన్వీనర్ రామకృష్ణ నాయక్, వైస్ కన్వీనర్ హరినాథ్ రెడ్డి, జిల్లా యువజన విభాగం కార్యదర్శి పామిడి సూరి, సర్పంచులు ఆదిశేషయ్య పాల్గొన్నారు.

మిరప పంట పరిశీలన..

విశాలాంధ్ర-ఉరవకొండ: మండలంలోని నింబగల్లు గ్రామంలో మిర్చి పంటకు విల్ట్ వ్యాధి సోకడంతో పంట పొలాలను బుధవారం జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, శాస్త్రవేత్తలు యుగంధర్, హార్టికల్చర్ ఆఫీసర్ యామిని పరిశీలించారు. మిరప పంట పూత కాయ దశలో ఉందని ప్రస్తుతం చల్లని వాతావరణంలో విల్ట్ తెగులు బ్యాక్టీరియా శిలీంద్రం వల్ల వ్యాప్తి చెందిందని దీని నివారణకు 10 లీటర్ల నీటికి 30 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ 10 గ్రాములు స్ట్రెప్టో సైక్లిన్ కలిపి మొక్క మొదల్లో తడిచే విధంగా వాడాలన్నారు. నత్రజని ఎరువులు తగ్గించి వాడుకోవాలన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు మేరకు మందులు వాడాలన్నారు. స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు హార్టికల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యంతో ఆరోగ్యం.. రాబడి

విశాలాంధ్ర-బొమ్మనహాల్: సేంద్రియ ఉత్పత్తులు, ప్రకృతి వ్యవసాయంతో రాబడి రావడంతో పాటు ఆరోగ్యం కూడా కలుగుతుందని టిడిపి మండల కన్వీనర్ బలరాం రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సాయికుమార్ తెలిపారు. బుధవారం శ్రీధరగట్ట గ్రామంలో రైతన్న మీకోసంలో భాగంగా గ్రామస్థాయి ప్రణాళిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ వారంలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేయాలని, తార్పలైన్లు, స్ప్రేయర్లు, యంత్రీకరణ సంబంధించిన పరికరాలు, జింకు, జిప్సం అందుబాటులోకి తేవాలని తెలిపారు.ఈ సమావేశంలో మండల కన్వీనర్ యు.బలరాం రెడ్డి, శాస్త్రవేత్త శిరీష, ఎర్రిస్వామి పాల్గొన్నారు.

ఫెర్రర్ విగ్రహానికి ఘన నివాళి

విశాలాంధ్ర-పెద్దవడుగూరు: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ సమీపంలో ఉన్న ఫెర్రర్ విగ్రహానికి దివ్యాంగులు ఘనంగా పుష్పమాలలు అర్పించారు. ఎం.కృష్ణయ్య మాట్లాడుతూ దివ్యాంగులకు ధైర్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసం ప్రతి ఒక్కరికి ప్రేరణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ నరసింహుడు ఎన్ కదిరప్ప పి గోపాల్ రెడ్డి ప్రమీల నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతు కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే కూటమి ప్రభుత్వ ఆశయమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని మురడి గ్రామంలో బుధవారం రైతన్న..! మీకోసం" కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ఆర్థికంగా ఏ ఉద్యోగి, వృత్తిదారుడికి తీసిపోని విధంగా రైతులు ఎదగాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమన్నారు. రైతు ఉత్పత్తుల్లో కనీసం 25 శాతం అయినా ప్రభుత్వం ద్వారా కొనుగోలు జరిగేలా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి కోరారన్నారు. హార్టికల్చర్ హబ్‌గా మార్చాలన్న ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు.

ఆలోచనలే పారిశ్రామిక ఆవిష్కరణలకు దిక్సూచి

వీసీ హెచ్ .సుదర్శన్ రావు

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ : ఆలోచనలే పారిశ్రామిక ఆవిష్కరణలకు దిక్సూచి అని జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య హెచ్ సుదర్శన్ రావు పేర్కొన్నారు. కళాశాల ఆవరణంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పార్క్ మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని వీసీ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిబిసి శ్రీనివాస్ యాదవ్, నైపుణ్య అభివృద్ధి అధికారి ప్రతాప్‌రెడ్డి, అటల్ ఇంకుబేషన్ సెంటర్ చంద్రమౌళి, కేంద్ర విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్ అభిషేక్ పాల్ జ్యోతి ప్రజ్వలన చేస్తే ప్రారంభించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ.. స్టార్టప్‌లపై ఆసక్తి ఉన్న యువత, సైన్స్, ఇంజనీరింగ్ విద్యార్థులు, ఔత్సాహిక అంకురార్పణలు విజయ శిఖరాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు మాంటిస్సోరి ఎలీట్ విద్యార్థి

విశాలాంధ్ర-రాప్తాడు : ఈనెల 5, 6వ తేదీలలో కర్నూలు నగరంలో జరగనున్న రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు రాప్తాడు మండలం గొల్లపల్లి మాంటిస్సోరి ఎలీట్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న యన్.నాగనిథీష్ ఎంపికయ్యాడు. కాగా మండలంలోని యల్.ఆర్.జీ స్కూల్లో ఈనెల 1వ తారీఖు జరిగిన సూపర్ సీనియర్ హ్యాండ్ బాల్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో నాగనిథీష్‌ను, కోచ్ మంజును పాఠశాల ఎం.డి కృష్ణ భరత్, కరస్పాండెంట్ కృష్ణ సమీర, ప్రిన్సిపల్ ప్రతాప్ రెడ్డి, అభినందించారు.

రైతు నుంచి లంచం డిమాండ్ చేసిన వీఆర్వో

వైరల్‌గా మారిన ఆడియో రికార్డింగ్ కాల్

విశాలాంధ్ర-నార్పల: మండల కేంద్రంలోని దుగుమర్రి గ్రామం వీఆర్వో వెంకోబరావు సంతకం కోసం రైతు నుండి రూ.38 వేలు లంచం డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈ విషయం పై ఆడియో రికార్డింగ్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దుగుమర్రి గ్రామంలో ఆరు ఎకరాల భూమి సర్వే నెంబర్ 90-2లో రైతు పెద్దల మీద ఉంది. యజమాని చనిపోవడంతో వారసుడు రైతు నాగార్జున పేరు మీద మొటేషన్ కోసం డబ్బు వీఆర్ఓ డిమాండ్ చేయడం జరిగింది. రైతు పది వేల రూపాయలు ఇస్తామన్నా ససేమిరా ఒప్పుకోని వీఆర్వో వెంకోబరావు. నాకు 38 వేలు కావాల్సిందే నువ్వు మొత్తం డబ్బులు చెల్లిస్తే సంతకం పెడతాను అని బదులిచాడు. మీరు ఎమ్మార్వోతో, ఎవరితో అయిన ఏమైనా మాట్లాడుకోండి.. నా డబ్బు నాకు చేరాల్సిందేనని పట్టుబట్టాడు. కాగా ప్రజలు ఎటువంటి పరిస్థితుల్లోనూ లంచాలు ఇవ్వకుండా ఇటువంటి డిమాండ్లు ఎదురైనప్పుడు వెంటనే ఏసీబీ అధికారులను సంప్రదించాలని ఏసీబీ సీఐ హమీద్ ఖాన్ విజ్ఞప్తి చేశారు. అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే భయపడొద్దు అని తమకు 9491305616 ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీబీ సీఐ హమీద్ తెలిపారు.

రాజేంద్రప్రసాద్ సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర-గుత్తి : పట్టణంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, ఉపాధ్యక్షులు షైక్షా వలి ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాబూ రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, కార్యదర్శి రామమోహన్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సంయుక్త కార్యదర్శి లక్ష్మీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, భారత రాజ్యాంగ నిర్మాణ శిల్పి, భారత తొలి రాష్ట్ర పతి, భారత రత్నబాబూ రాజేంద్రప్రసాద్ సేవలను కొని యాడారు. విద్యార్థి దశలో తన అన్నతో కలిసి ఈడెన్ హిందూ హాస్టలలో వుండేటప్పుడు తన అన్నతో కలిసి స్వదేశీ ఉద్యమాన్ని నడిపారని, చంపారన్ ఉద్యమం ,సహాయ నిరాకరణ ఉద్యమం లో ముఖ్య పాత్ర పోషించారన్నారు.ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు షైక్షావలి, నారా యణరెడ్డి, దేవదాస్, లక్ష్మీ నారాయణరెడ్డి, గోవిందప్ప పాల్గొన్నారు

కార్మికుని వైద్య ఖర్చుకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-తాడిపత్రి: హమాలీ కార్మికుని వైద్య ఖర్చుకు ఆర్థిక సహాయం అందించినట్లు దూదేకుల సేవా సంఘం అధ్యక్షులు డీకే.హుస్సేన్ పీరా చెప్పారు. హమాలీ పని చేసుకుంటూ జీవనము కొనసాగించే దూదేకుల కులంనకు చెందిన డి.సాగర్ కొద్దిరోజుల క్రిందట ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అనంతపురంలోని ప్రైమ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చికిత్స చేయించుకుంటున్న డి.సాగర్‌ను దూదేకుల సేవా సంఘం సభ్యులు ఆయన్ను పరామర్శించి, బుధవారం దాదాపు 65,500/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సేవా సంఘం సెక్రెటరీ వి.హుస్సేన్ పీరా, ట్రెజరరీ గూడూరు మహబూబ్ సాహెబ్, గౌరవ అధ్యక్షులు నేతాజీ దస్తగిరి, మహమ్మద్ అలీ, బిసి. సంజప్ప, బాబయ్య, సిలార్ దస్తగిరి, కుల్లాయప్ప, మెకానిక్ సింగనమల్ల దస్తగిరి, సింగనమల రఫీ, కడియాల పెద్ద హాజీ, ఆటోనగర్ రజాక్, పెయింటర్ భాష, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటి దరఖాస్తుకు గడువు పొడిగింపు

విశాలాంధ్ర-గుంతకల్లు: మండలంలో నూతనంగా ఇల్లు కట్టుకోవడానికి అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 10వ తేదీవరకు అవకాశం కల్పించిందని హౌసింగ్ ఏఈ నవీన్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు ఈ సదావకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు. సచివాలయాల్లో గాని హౌసింగ్ ఆఫీసులో గాని త్వరిత్వరిన దరఖాస్తు చేసుకుని సొంతింటి కలను నెరవేర్చుకోవాలని అన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణలో రాజీవద్దు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : నియోజకవర్గంలో శాంతిభద్ర విషయంలో రాజీ పడవద్దని ఎమ్మెల్యే సురేంద్రబాబు కళ్యాణదుర్గం రూరల్ సీఐ గణేష్‌ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన గణేష్ ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ఎక్కడా రాజీ పడకుండా ప్రజలకు భరోసా కలిగించే విధంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీఐ గణేష్‌కు సూచించారు.

రెగ్యులర్ ప్రాతిపదికన పూర్తి వేతనాలు చెల్లించాలి..

విశాలాంధ్ర-కణేకల్: ఎంటీఎస్ టీచర్లను రెగ్యులర్ ప్రాతిపదికన పూర్తి వేతనాలు చెల్లించడంతోటు రిటైర్మెంట్ 62 సవంత్సాలకు పెంచాలని ఎస్టీయూ రాష్ట్ర అదనపు కార్యదర్శి జి.సూర్యుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. బుధవారం మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యలను సేకరించే కార్యక్రమానికి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 98 డీఎస్సీ 2008 డీఎస్సీ ఎంటిఎస్ ఉపాధ్యాయులు ఎంతో సర్వీస్ కోల్పోయి చాలా ఆలస్యంగా నియామకాలు పొందారని అయినప్పటికీ వారికి పూర్తి వేతనాలతో కూడిన నియామకాలు కాకుండా మినిమం టైం స్కేలు ప్రాతిపదికన నియమించడం 62 సంవత్సరాల రిటైర్మెంట్ వయస్సు పెంచకపోవడం వలన అనేక మంది రెండు మూడు సంవత్సరాల సర్వీసుకి రిటైర్ అయిపోతున్నారని, మానవతా దృక్పథంతో న్యాయం చేయాలన్నారు. పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత కోసం నిర్వహిస్తున్న వందరోజుల కార్యక్రమంలో రెండవ శనివారం, ఆదివారాలను మినహాయించాలని ఉన్నత పాఠశాలల్లో నాన్ టీచింగ్ స్టాఫ్‌కు రేషనలైజేషన్ నిర్వహించి ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న ఉన్నత పాఠశాలలకు నాన్ టీచింగ్ స్టాఫ్‌ను కేటాయించాలన్నారు. 12 వ వేతన సవరణను అమలు చేయాలని, అప్పటి వరకు 30 శాతం మధ్యంతర భృతి అమలు చేయాలని డిమాండు చేశారు. బుధవారం మండలంలోని పలు పాఠశాలలో ఉపాధ్యాయుల నుండి సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో ఎస్టీయూ కణేకల్ మండల అధ్యక్షులు కిరణ్, బాబ్జినాయక్, మృత్యుంజయ రామాంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుక

విశాలాంధ్ర-ఎల్లనూరు : చిలమకూరు గ్రామంలో శ్రీఆంజనేయ స్వామి జయంతి వేడుకలు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కార్యక్రమ నిర్వాహకుడు బాలంజ నేయస్వామి, భక్తబృందం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో పురోహితులు అభిషేక కార్యక్రమాలు, హెూమాలు, పూర్ణాహుతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో చెక్కభజనలు, కోలాటాలు, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. జాతీయ స్థాయి రాతి దూలం లాగుడు పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. పుట్లూరు సిఐ సత్యబాబు బందోబస్తు చేపట్టారు.

ప్రభుత్వం రైతన్నలను ఆదుకుంటుంది

విశాలాంధ్ర-శింగనమల : కూటమి ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకుంటుందని, రైతులకు అండగా నిలుస్తుం దని, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. శింగనమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను డ్రిప్పు పరికరాలను అందించిన ఘనత ముఖ్యమంత్రిచంద్రబాబుకే దక్కుతుందన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తల ఆలోచనలను పరిగణలోకి తీసుకొని, రైతులను అన్ని విధాల ఆదుకుంటామని, సమాజంలో నేడు మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవాలన్నారు. పంటల మార్పిడి పాటించి పురుగులు సజ్జోన్నలు, సజ్జలు కొర్రలు వంటి వాటికి డిమాండ్ ఉన్నదని, చిరుధాన్యాల సాగు మరింత పెరగాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు, మండల కన్వీనర్ మారుతీ నాయుడు, మార్కెట్ యార్డ్ సంక్షేమ రాష్ట్ర డైరెక్టర్ ఆదినారాయణ, సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మీనారాయణ, ఆయకట్టు సర్పంచ్ గార్లదిన్నె సత్యనారాయణ, పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

విశాలాంధ్ర-గుంతకల్లు: దివ్యాంగులు అంటే అవయవం లోపం.ఉన్న వారే కాదు ఇతరులకు సహాయం చేయలేని వారు కూడా వికలాంగులేనీ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక పాత బస్టాండ్ లో ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సంఘ సేవకులు మేస్త్రి దొడ్డప్ప,జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ మనిషి మంచితనాన్ని చూడాలని అవిటితనాన్ని కాదని ఆత్మస్థైర్యమే అన్నిటికి మార్గమని అన్నారు. వైకల్యంతో ఎన్నో అవరోధాలును కష్టాలను ఎదుర్కొంటూ జీవితాన్ని జయిస్తూ మనందరికీ స్ఫూర్తినిస్తున్న దివ్యాంగులకు మనం కొంతైనా సహాయ పడాలని తెలిపారు. అప్పుడే మన జీవితానికి ఒక అర్థం ఉంటుందని అన్నారు. వికలాంగులు అంటే అవయవలోపం ఉన్న వారే కాదని ఇతరులకు సహాయం చేయలేని వారే అసలైన వికలాంగులని అన్నారు. అనంతరం వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న దివ్యాంగులకు ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో మిమిక్రీ కళాకారుడు కొమ్మే లింగమూర్తి కమిటీ కార్యదర్శి శంకర్, ఫోటోగ్రాఫర్ నీలకంఠ, ప్రముఖ రక్తదాత వెంకటేష్ యాదవ్, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల బాగుకోరే ప్రభుత్వం మాది : మంత్రి సవిత

విశాలాంధ్ర- పెనుకొండ: రైతులు బాగుకోరే ప్రభుత్వం తమదని, లాభసాటి వ్యవసాయం కోసం నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమం విజయవంతమైందని రాష్ట్ర బీసీ, చేనేత శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. అన్నదాత మేలు కోరే వ్యక్తి సీఎం చంద్రబాబు అని, రైతుల పేరుతో పార్టీ పెట్టుకుని వారిని అన్నివిధాలా వేధించిన ఘనుడు జగన్ అని మండిపడ్డారు. మండలంలోని రాంపురం గ్రామంలో రైతన్నా మీకోసం ముగింపు కార్యక్రమం సందర్భంగా బుధవారం నిర్వహించిన వర్క్ షాపులో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ప్రజాప్రతినిధులు, వ్యవసాయాధికారులు రైతుల ఇళ్లకు వెళ్లి ఏయే పంటలు వేయాలి... ఏ పంట వేస్తే అధిక దిగుబడులతో పాటు ధరలు లభిస్తాయి. ఏ ఎరువులు వాడాలి. అనే అంశాలపై వివరించారన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు, పారిశ్రామికాభివృద్ధితో పాటు వ్యవసాయానికి సీఎం చంద్రబాబు పెద్దపీట వేస్తున్నామన్నారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతున్నారన్నారు. వ్యవసాయంలో సాంకేతికతకు పెద్దపీట వేస్తూ పెట్టుబడులు తగ్గేలా చర్యలు తీసుకుంటు న్నారన్నారు.

ప్రకృతి సేద్యంతో ఆరోగ్యం, లాభాలు ఆర్జించొచ్చునని సూచించారు. ప్రస్తుతం చిరు ధాన్యల పంటలు సాగు చేయాలని సూచించారు.

పేదలకు పట్టాలు ఇవ్వండి / సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-తనకల్లు: మండల పరిధిలోని బొంతలపల్లి గ్రామ పొలంలో 183 ఏ సర్వే నంబర్లో గత నాలుగు సంవత్సరాల నుండి నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనం కొనసాగిస్తున్న పేదలకు పట్టాలివ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం పేదలతో పాటు సిపిఐ అనుబంధ సంఘాల నాయకులతో కలిసి బుధవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వేమయ్య మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల ముందే సీపీఐ ఆధ్వర్యంలో బొంతలపల్లి 183 ఏ లో గల నాలుగు ఎకరాల 28 సెంట్ల స్థలంలో భూ పోరాటం చేసి పార్టీ జెండాలు నాటి పేదలకు గుడిసెలు వేపించామని అప్పటినుండి వారు అక్కడే నివాసం ఉంటూ టమోటా మండీలలో వ్యవసాయ కూలీలుగా కొంతమంది కార్మికులుగా పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని వారందరికీ న్యాయం చేయాలని ఉద్దేశంతోనే హైకోర్టులో రిట్ దాఖలు చేశామన్నారు. ఈ విషయాలన్నింటినీ పరిశీలించి రెవెన్యూ అధికారులు పేదలకు న్యాయం చేయాలన్నారు. పేదల పట్టా విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి రెవిన్యూ మంత్రి, కలెక్టర్ కూడా వినతి పత్రాలు ఇచ్చామని వారందరూ సముఖత వ్యక్తం చేశారని గుర్తు చేశారు. పేదలపై జులుం చూపే అధికారులు అదేబొంతలపల్లి గ్రామ పొలంలో దాదాపు నూరు ఎకరాలు కబ్జాలకు గురైతే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. సీపీఐ కదిరి డివిజన్ కార్యదర్శి నల్లజోడు పవన్ మాట్లాడుతూ పేదల విషయంలో అధికారులు చొరవ చూపాలని కోరారు. పట్టాలు మంజూరు చేసేవరకు పోరాటాలు సాగిస్తూనే ఉంటామని మండల కన్వీనర్ రెడ్డప్ప, కదిరి పట్టణ సహాయ కార్యదర్శి అసన్ ఏఐటియుసి జిల్లా నాయకులు మధు నాయక్ కదిరి టౌన్ కార్యదర్శి లియా కత్ అలీ మండల మహిళా నాయకురాలు సుగుణమ్మ మండల నాయకులు చౌడప్ప ఆనందు రవి మురళి రెడ్డప్ప గిరిజన సంఘం నాయకుడు రవి నాయక్ తోపాటు ఆ పొలంలో నివాసం ఉంటున్న పేదలు కార్మికులు కర్షకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వాలంటీర్లకు శిక్షణ

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో పట్టణ వాలంటీర్ల టీచర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ సాయికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.. ముఖ్య అతిథులుగా ఎంఈఓ గోపాల్‌నాయక్, టీపీఆర్ఓ విజయభాస్కర్, వయోజనవిద్య పర్యవేక్షకులు సీఓలు హాజరయ్యారు. కమిషనర్ మాట్లాడుతూ మెప్మా వారు నిర్వహించే ప్రతి సమావేశంలో "ఉల్లాస్ అక్షర ఆంధ్ర"అంశాన్ని అజెండాలో మొదటి పాయింట్ గా ఉంచాలని సి ఓ లకు ఆర్పీలకు సూచించారు. నోడల్ ఆఫీసర్ జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ పట్టణంలో ఈ సంవత్సరంలో 7860 మంది నిరక్షరాశులను గుర్తించామని మెప్మా వారి సహకారంతో ఫిబ్రవరి 2026 వరకు తరగతులు నిర్వహించి మార్చి 2026లో పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణులైన వారిని అక్షర రాశులుగా గుర్తించి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. పర్యవేక్షకులు ఉషారాణి వయోజనులకు బోధించే పద్ధతులను తెలిపారు.

రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-నల్లమాడ: మండలంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల సీపీఐ కార్యదర్శి వలిపి వెంకటరమణ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. బుధవారం మండల కేంద్రంలో సచివాలయం ఆవరణంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్లే హాజరైయ్యారు. మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, రీ సర్వే భూములపై ఒన్ భీ బ్లాక్ అండ్ వైట్ పేపర్ వస్తుందని కలర్ ఒన్ భి కోసం రైతులు ఎదురు చూస్తున్నారని వివిధ సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తేగా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గంగాధర్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే.చంద్ర పాల్గొన్నారు.

ప్రాజెక్టుల పనులు వేగవంతంగా పూర్తి చేయాలి..

విశాలాంధ్ర-పుట్టపర్తి : జిల్లాలో చేపట్టిన చిన్న, మధ్యతరహా నీటి ప్రాజెక్టులు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని చిన్న నీటిపారుదల హెచ్ఎన్ఎస్ఎస్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ హాలులో చిన్న నీటిపారుదల హెచ్ఎంఎస్ఎస్ ఇంజనీరింగ్ అధికారులతో పిపిటి ద్వారా సమావేశం నిర్వహించారు. అత్యంత వర్షాభావం ఎదుర్కొంటున్న జిల్లాలో చేపట్టిన నీటి ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవడం ద్వారా జిల్లాను సస్యశ్యామలం చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా నీటి ప్రాజెక్టుల పనులను త్వరితగతిని పూర్తి చేసేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జిల్లాలో ఉన్న 1186 చిన్న నీటి ట్యాంకులలో ఎన్ని ట్యాంకులలో ఎన్ని టీఎంసీల నీరు ఉంది, ఇంకెన్ని చెరువులలో నీరు నింపాల్సి ఉందని కలెక్టర్ ప్రశ్నించగా చిన్న నీటిపారుదల శాఖ ఎస్ఈ విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ 1186 చిన్న నీటి చెరువుల సామర్థ్యం 15.32 టీఎంసీలని, ఇందులో 680 చెరువులలో మొత్తంగా 5.702 టీఎంసీల నీరు ఉందని వివరించారు వంద శాతం 160 చెరువులు, 75 శాతం 62, 50 శాతం 160, 25 శాతం 298 చెరువులలో నీరు ఉందన్నారు. భవిష్యత్తులో మిగిలిన 506 చెరువులలో నీటిని నింపడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. మధ్యతరహ నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి ముదిగుబ్బ మండలంలోని యోగి వేమన ప్రాజెక్టులో పూర్తి సామర్థ్యం మేరకు 0.8 టీఎంసీ నీరు ఉందని, రామగిరి మండలం అప్పర్ పెన్నార్ ప్రాజెక్టులో 0.01 టీఎంసీ నీరు ఉన్నట్లు వివరించారు. రూ.3.39 కోట్ల ఖర్చుతో 198 చెరువుల పనులు చేపట్టామన్నారు.

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకపోతే కలెక్టరేట్ ఎదుట ఆందోళన

.విశాలాంధ్ర-పుట్టపర్తి: అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకపోతే ఈనెల 12న కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేయనున్నట్లు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు పేర్కొన్నారు. బుధవారం జాయింట్ కలెక్టర్‌కి, ఐసిడిఎస్ పిడికి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ అంగన్వాడీలకు మొబైల్ యాప్‌లో పని వారం తగ్గించి కొత్త మొబైల్ మంజూరు చేయాలన్నారు. సకాలంలో బిల్లులు చెల్లించాలని, సకాలంలో వేతనాలు చెల్లించాలని, మినీ అంగన్వాడి సెంటర్లను వెంటనే మెయిన్ అంగన్వాడీ సెంట్రల్ గా మార్చి వారికి రావాల్సిన వేతనాలు ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వంలో 42 రోజులపాటు సమ్మె జరిగితే సమ్మె కాలంలో హామీలను ఇప్పటి ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటియుసి డిప్యూటీ సెక్రటరీ ఈ ఎస్ వెంకటేష్, అంగన్వాడి అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాబున్నీస, సంపూర్ణమ్మ, దేవి, భాగ్యలక్ష్మి, శైలజ, చంద్రకళ, రమాదేవి, షామీరా, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలకు ఉచిత న్యాయం

విశాలాంధ్ర-ధర్మవరం: దివ్యాంగుల సమస్యలకు కోర్టు ద్వారా ఉచితంగా న్యాయం చేకూర్చబడునని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిధిలోని పోతుకుంట గ్రామంలో గల ఆర్డిటి స్కూల్లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా దివ్యాంగులకు వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, చదువులో కూడా చక్కటి ప్రతిభ ఘనపరిస్తే, ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. దివ్యాంగులకు ఏదైనా సమస్యలు పరిష్కారం కావాలంటే మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ద్వారా రాతపూర్వకంగా అందజేస్తే ఉచితంగా అందిస్తామని తెలిపారు. అనంతరం న్యాయవాదులు బిల్లే రవి, బాల సుందరి, బాబా ఫక్రుద్దీన్, ఆర్డిటి సిబ్బంది, అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు మంగళకర విద్యార్థి

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఆంధ్రప్రదేశ్ తరపున ఫుట్బాల్ సీనియర్ జాతీయ జట్టుకు పుట్టపర్తి మండలం జగరాజుపల్లిలోని మంగళకర డిగ్రీ కళాశాలకు చెందిన బిబిఏ తృతీయ సంవత్సరం చదువుతున్న బోయ బాబు ఎంపికైనట్లు మంగళకర విద్యాసంస్థల మేనేజింగ్ ట్రస్టీ సురేష్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ విశాఖపట్నంలో జరిగిన అంతర్ జిల్లాల సీనియర్ ఫుడ్ బాల్ టోర్నమెంట్‌లో ప్రతిభ కనపరిచి కళాశాలకు మంచి పేరు తెచ్చాడని ప్రశంసించారు. అనంతరం సీనియర్ మెన్ సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ సీనియర్ జాతీయ జట్టుకు ఆంధ్రప్రదేశ్ తరఫున పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. మంగళకర విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ శ్రీమతి ఆర్య ప్రకాష్, ఏవో జయచంద్రారెడ్డి, ప్రిన్సిపల్ రమేష్ బాబు, పిడి శ్రీనివాసులు, అధ్యాపక బృందం విద్యార్థి అభినందించారు.

చెరువులకు హంద్రీ-నీవా నీరు అందించాలి : సిపిఐ

విశాలాంధ్ర- గాండ్లపెంట: మండలంలోని అన్ని చెరువులకు హంద్రీ - నీవా నీరు అందించాలని సిపిఐ మండల కార్యదర్శి శ్రీరాములు నాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పేదలకు ఇళ్ల స్థలాల మంజూరు, రైతుల పాత రుణ మాఫీతో పాటు కొత్త రుణాల విడుదల, హంద్రీ-నీవా కాలువ నీరు గాండ్లపెంట మండలానికి చేరేందుకు చర్యలు, గాండ్లపెంట-రెక్కమాను ప్రధాన రహదారి పునర్నిర్మాణం, కదిరి-గాండ్లపెంట-ఎన్‌పీకుంట-రాయచోటి మీదుగా తిరుపతి బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరినట్టు తెలిపారు. కార్యక్రమంలో రెడ్డప్ప, వెంకటేష్ నాయక్, రామాంజులు, బయమ్మ, వెంకటప్ప, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీతో ఉలవలు పంపిణీ

విశాలాంధ్ర-రొళ్ల: మండలంలోని రైతులకు 80 శాతం రాయితీతో కూడిన ఉలవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి వెంకట బ్రహ్మం పేర్కొన్నారు బుధవారం యం.రాయపురం గ్రామంలో రైతు సేవాకేంద్రంలో స్థానిక నాయుకులు మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ఎస్ గురుమూర్తి,సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి,కుంచిటిగా వక్కలిగా రాష్ట్ర సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప,తెదేపా మండల కన్వీనర్ జి.కెఈరన్న ఏపీఐఐసీ రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణ,సింగల్ విండో డైరెక్టర్ భరత్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడు, టీడీపీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాసప్పపాళ్యం నాగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ కొత్తపాళ్యం మంజు నాథ్ మారుతీ ప్రసాద్ పంచాయితీ అధ్యక్షులు నారాయణప్ప రామకృష్ణప్ప చేతులు మీదుగా ఉలవలు పంపిణీ చేశారు. మండలానికి 256 క్వింటాళ్ళు ఉలవలు వచ్చినాయిని తెలిపారు

బీజేపీ నాయకుడు మెడికుర్తి హరి మాతృమూర్తి మృతికి నివాళులు

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలోని బిజెపి నాయకులు మేడికుర్తి హరి తల్లి మృతి చెందడంతో, హిందూపురం విశాలాంధ్ర ఇన్చార్జ్ రంగనాథ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అమరేంద్ర, చిలమత్తూరు మండలానికి చెందిన జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ, మాజీ మండల అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు డి.వెంకట్, బిజెపి క్రియశిలా సభ్యులు రామాలక్షుమ్మ తోపాటు క్రియశిలా సభ్యులు నివాళులర్పించారు.

ఉత్సాహంగా రైతన్నా మీకోసం..

విశాలాంధ్ర-ముదిగుబ్బ: "రైతన్నా మీకోసం" మండల వ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగుతోంది. నవంబర్ 24 నుంచి డిసెంబర్ 3, 2025 వరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అధికారులు నేరుగా రైతుల ఇళ్లకు, పొలాలకు వెళ్లి సమస్యలను సేకరిస్తున్నారు. నవంబర్ 24-29 తేదీల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో పర్యటించి పంట నష్టం, సాగు నీటి సమస్యలు, పంట రాయితీలు, బీమా క్లెయిమ్స్, మార్కెట్‌కు సంబంధించిన ఇబ్బందులు వంటి అంశాలపై రైతుల నుంచి వివరాలు సేకరించారు. ప్రతి గ్రామంలో నమోదైన ఫిర్యాదులను బాధ్యతగల విభాగాలకు పంపుతున్నారు. కార్యక్రమంలో మండల అధికారులు,సచివాలయ సిబ్బంది ఎన్డీఏ కూటమి నాయకులు భాసి నేని రమేష్ బాబు, కరణం ప్రభాకర్ నాయుడు తుమ్మల మనోహర్, సోమల ప్రకాష్ నాయుడు, రైతులు, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధికి రూ10 వేలు వితరణ

విశాలాంధ్ర-చిలమత్తూరు: స్థానిక పొట్టి శ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం క్రీడాభివృద్ధిని మెరుగుపరచాలని ఉద్దేశంతో డిసెంబర్ 5 వ తేదీన జరుగనున్న మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని పురస్కరించుకొని గత సమావేశంలో వాగ్దానం చేయడంతో ఇచ్చిన మాట ప్రకారం పాఠశాలలో క్రీడల అభివృద్ధికి స్థానిక టిడిపి నాయకులు లక్ష్మీ నారాయణ యాదవ్ రూ10 వేల విరాళంగా ఇచ్చారు. అలాగే ఆంగ్ల ఉపాధ్యాయుడు రియాజ్ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యం కోసం రూ10 వేలు విలువ చేసే ఎలక్ట్రిక్ అలారం బెల్ ను పాఠశాలకు విరాళంగా ఇచ్చారు. ప్రధానోపాధ్యాయరాలు శశికళ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

ఉచిత మెగా వైద్య శిబిరం ..

విశాలాంధ్ర-ధర్మవరం: నేలకోట గ్రామంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆశీస్సులతో, సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో బెంగళూరు వైట్‌ఫీల్డ్ వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. 225 మంది మహిళలు 110 మంది, పురుషులు 115 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్, గుండె వ్యాధులు, రక్తపోటు, మధుమేహం, కీళ్ళు ఎముకలు, కిడ్నీ, గ్యాస్ట్రో, న్యూరో సర్జరీ, ఇ.ఎన్.టి. విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులు వైద్య సేవలందించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ సాంబశివమ్మ, ఎం.ఎల్.హెచ్ పి పుష్పలత, ఏఎన్ఎం హేమలత, ఆశా వర్కర్లు, వైదేహి హాస్పిటల్ లోకేష్ భరణి బృందం, సచివాలయ సిబ్బంది, బీజేపీ మండల అధ్యక్షులు చంద్ర, నేలకోట రాము, ఏలుకుంట్ల లక్ష్మీనారాయణ, పోతుకుంట రాజు, దర్శనముల ధనుంజయ, అదెప్ప, భక్తవత్సలా నాయుడు, నడిమిగడపల్లి నరేష్, నాగరాజు పాల్గొన్నారు. పట్టణంలో తుంపర్తి కాలనీ సీట్ పాయింట్ వద్ద ఏర్పడిన, పైప్ లీకేజీ సమస్యను మంత్రి ఆదేశాల మేరకు హరీష్ బాబు మున్సిపల్ సిబ్బందితో సరిచేయించారు.

దివ్యాంగులు ఉన్నత స్థాయికి ఎదగాలి..

విశాలాంధ్ర-కొత్తచెరువు. వికలాంగులు పోటీతత్వంతో ముందుకు వెళ్లి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని జిల్లా జడ్జి మజీద్ సయ్యద్ పసుపుల్ల, తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కొత్త చెరువు బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో సమగ్ర శిక్ష మెస్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు కూడా వారిని ఆదరించి ముందుకు తీసుకెళ్లాలన్నారు సమాజంలో వారికి ప్రత్యేకంగా గౌరవం ఉందన్నారు విద్య ఉద్యోగాల్లో కూడా రిజర్వేషన్లు వారికి ఉన్నాయని కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు పొందాలన్నారు. ఇటీవల వికలాంగ విద్యార్థులకు జిల్లాస్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు ఇందులో ప్రతిభ కనబరిచిన వికలాంగ విద్యార్థులకు బహుమతులను ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లా పీడీ రమాదేవి, మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వికలాంగుల గ్రూపులకు రుణాలను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు కార్యక్రమంలో ఎంఈవోలు సోమశేఖర్ నాయుడు, జైచంద్ర, డిపి ఎంఈఓ నుండి మాధవి, రమాదేవి, ధరణి, ఉపాధ్యాయులు మల్లికార్జున, రమేష్ బాబు, మల్లికార్జున, రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాసులు, పద్మజ, అరుణ పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

విశాలాంధ్ర-తలుపుల : స్థానిక అగ్రికల్చర్ ఆఫీస్‌లో ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం జరిగింది. ఫ్రెండ్స్ ట్రస్ట్ చైర్ పర్సన్ మన్సూర్ మాట్లాడుతూ పేద ప్రజలకు, దివ్యాంగులకు వారి కష్టాల్లో తోడుగా ఉంటూ వారికి బాసటగా ఉండడమే ఈ మానవ జన్మకు అర్థం పరమార్థం ఉంటుందని 18 మందికి మొదటి దశ నందు చెవిటి మిషన్లో పంపిణీ చేశామని ఈ మిషన్లు ఒక్కొక్కటి రూ.20 వేల చొప్పున రూ.3 లక్షలు అని తెలిపారు. ముఖ్య అతిథులుగా తలుపుల మండలం ఎంపీడీవో నసీమా, ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ రఘురాం, తలుపుల మండలం అగ్రికల్చర్ ఆఫీసర్ నాగ మధుసూదన్, తలుపుల మండల ఎంఈఓ, ఆర్డిటి ఏటిఎల్ లక్ష్మణ్, తలుపుల పంచాయతీ సెక్రెటరీ, దివ్యాంగులు సెక్రటరీ శ్రీరాములు తెలిపారు.

రాహుల్ గాంధీకి అండగా ఉందాం

విశాలాంధ్ర-ధర్మవరం: రాహుల్ గాంధీకి అండగా ఉందాం.. దేశాన్ని కాపాడుకుందాం అని కాంగ్రెస్ నాయకుడు తుంపర్తి పరమేశ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పరిపాలన చేతగాని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ డైవర్షన్ పాలిటిక్స్ కు తెరతీస్తున్నాడని, హెరాల్డ్ విషయంలో సోనియా గాంధీ , రాహుల్ గాంధీలకు ఈడీ నోటీసులు పంపడం,వ్యవస్థలను వాడడంలోను నాశనం చేయడంలోనూ బీజేపీ దిట్ట తెలిపారు. ఎందుకంటే గెలిచి దాదాపు 12సంవత్సరాలు అయినా చెప్పుకోవడానికి అభివృద్ధి లేక కేవలం ప్రజల పన్నులతో మితిమిరిన అప్పులతో దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేసి, ఆవిషయాలు ప్రజలకు తెలియకూడదని మతాల పేరిట, కులాల పేరిట, యుద్ధాల పేరిట విష సంస్కృతిని రుద్దుతూన్నాడని మండిపడ్డారు. విటన్నిటిని రాహుల్ గాంధీ నిలదీస్తున్నాడనే కారణంతోనే కొత్తగా అపద్ధం చెప్పడానికి ఏమిలేక ఈడీ నోటీసుల డ్రామా మొదలు పెట్టడం జరిగిందన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో ఎదురు దాడిని తట్టుకోలేక సమాధానం చెప్పలేకపోయారన్నారు. బీజేపీ ప్రజలకు చేస్తున్న మోసం చేస్తున్న వైనంలో 2019-2024వరకు అంతర్జాతీయ మార్కెట్ లో ముడిచమురు ధరలు తగ్గినా మనకు పెట్రోల్, డిసల్ ఎందుకు రేటు పెరుగుతుంది అని ప్రశ్నించారు. పెట్రోల్ పై ఆదాయాపన్ను వలన ప్రభుత్వానికి 26.74లక్షలకోట్ల డీజిల్‌పై జీఎస్టీ ద్వార 31.25లక్షలకోట్ల ఆదాయం సమకూరిందని తెలిపారు. మొత్తం 58లక్షలకోట్ల అదనపు ఆదాయం రాగా ఖర్చులు చేసింది మాత్రం గత ప్రభుత్వలో చేసిన పెట్రోల్ బాండ్లకు-1.03లక్షల కోట్లు, ఉచిత వ్యాక్సిన్ 36500కోట్లు, గరీబ్ అహర్ యోజన్ 4.6లక్షల కోట్లు మొత్తం 6లక్షల కోట్లు మరి మిగిలిన 52లక్షల కోట్లు ఏమైనాయి అని వారు ప్రశ్నించారు.

వాహనం ఢీకొని వృద్ధుడు దుర్మరణం

విశాలాంధ్ర- లేపాక్షి : లేపాక్షి గ్రామ పంచాయితీ పరిధిలోని కుర్లపల్లి గ్రామానికి చెందిన నారాయణప్ప 70 అనే వృద్ధుడు పనినిమిత్తం లేపాక్షికి వచ్చి తిరిగి ప్రయాణంలోలి జాతీయ రహదారి దాటుతున్నాడు. కొడికొండ చెక్ పోస్టు నుండి హిందూపురం వైపు వెళుతున్న బోలేరో అతనిని ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందారు. అయితే వృద్ధుడికి చెవుడు ఉండడంతో అతనిని తప్పించడానికి వాహనదారుడు వాహనంను అదుపు చేయడానికి ప్రయత్నించిన సాధ్యంకాక ప్రమాదం చోటుచేసుకుంది. మృతునికి ఇద్దరు కుమారులు పోలీసులు కేసు నమోదు చేసుకుని శవంను పోస్టుమార్థం నిమిత్తం హిందూపురం ఆసుపత్రికి తరలించారు. వాహనాన్ని పోలీసుస్టేషనుకు తరలించారు.

రైతన్న మీకోసం వర్క్..

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల వ్యాప్తంగా'ఉన్న రైతు సేవా కేంద్రాల్లో బుధవారం అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' పథకం కింద సోమందేపల్లి మండల వ్యాప్తంగా 6446 రైతులకు గాను 4.32 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగింది. 90 శాతం సబ్సిడీపై 'బిందు సేద్యం' ద్వారా రైతులకు డ్రిప్ స్ప్రింక్లర్లు. 50 శాతం సబ్సిడీతో అందుబాటులో ఉన్నాయి సబ్సిడీపై మేలైన విత్తనాలు, ఎరువుల పంపిణీ, రైతులకు లాభసాటి వ్యవసాయం కోసం ప్రభుత్వం చేయూతనిస్తుందని తెలిపారు. అంతర పంటలు, పంటల మార్పిడి, సేంద్రీయ వ్యవసాయం, సబ్సిడీపై డ్రోన్లు అందజేయడం గురించి రైతులకు అవగాహన కల్పిస్తూ ఆధారిత పంటలు వేసుకోవాల్సిందిగా సూచించడం అయినది. చిరుధాన్యాల సాగుకు రైతులు మొగ్గు చూపాలని ఏవో. తెలియజేశారు. కార్యక్రమంలో చల్లాపల్లి రైతు సేవా కేంద్రంలో తహసిల్దార్ మారుతి ప్రసాద్, గుడిపల్లిలో మండల వ్యవసాయ అధికారి విజయభారతి, చాలకూరులో సోమశేఖర్ రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

ఉలవ విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర-బత్తలపల్లి: మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో రైతులకు ఉలవ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బత్తలపల్లి క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణ, యూనిట్ ఇంచార్జ్ బత్తల మనోజ్, జూబ్లీహిల్స్ ఇంచార్జ్ పల్లపోతుల శ్రీరాములు హాజరయ్యారు. అనంతరం వారు రైతులకు ఉలవ విత్తనాలను అందజేస్తూ, రైతులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారి రామాంజినేయులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు. మండల రైతులు అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-పరిగి : మండలంలో జెడ్‌పి బీచిగానిపల్లిలో ఎస్ఏ ఇంగ్లీష్ పోస్ట్, జెడ్‌పి పరిగి ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఎస్ ఏ సోషియల్ ఉర్దూ పోస్టులకు ఆసక్తి గల వారు ఈనెల 5వతేదీ లోపల యంఈఓ కార్యాలయంలో (యంఆర్‌సి పరిగి) రెండు సెట్లు జిరాక్స్ కాపీలను అందజేయాలని ఎంఈఓ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

ఆటో డ్రైవర్లు నిబంధనలు తప్పనిసరి

విశాలాంధ్ర-అగళి : ఆటో డ్రైవర్లు రోడ్డు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఎస్ ఐ శోభారాణి సూచించారు. మండలంలోని ఆటో డ్రైవర్లను బుధవారం ఎస్ఐ శోభారాణి స్టేషనుకు పిలిపించి రోడ్డు భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తపై అవగాహన కల్పించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొరాదన్నారు. మద్యపానం సేవించి ఆటోలను నడపరాదని డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, డాక్యుమెంట్, తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీరాములు కానిస్టేబుల్ శివకుమార్,రాజన్న, నాగరాజ్ తదితరులు ఉన్నారు,

వేగవంతంగా పనులు చేపట్టాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ డిఈ.రమేష్ కుమార్

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం గుత్తేదారులతో మున్సిపల్ చైర్‌పర్సన్ డిఈ.రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జునులు సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నేతృత్వంలో పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇటీవల 15 ఆర్థిక సంఘం నుంచి రెండు కోట్లు, ఎస్సీ సబ్ ప్లాన్ నుంచి రెండు కోట్లు, ఇతర సాధారణ నిధులతో పాటు రెండవ విడతలో 15 ఆర్థిక సంధించిన మరో రెండు కోట్లు అదనంగా కౌన్సిల్‌కి రాబోతున్నదని, ఈ పనులన్నీ త్వరితన పూర్తి చేయాలని అలాగే బాలయ్య బాబు ఇటీవల ప్రభుత్వంలో ప్రత్యక్షంగా తెప్పించిన రూ.15 కోట్లతో కూడా రహదారుల పనులు పనులు చేయవలసి ఉంటుందని పేర్కొన్నారు. కాగా గుత్తేదారులు ఇప్పటికే తాము చేసిన పనులు సంబంధించిన బిల్లుల విషయంలో చాలా నష్టపోతున్నామని వారి సమస్యలు లేవనెత్తారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి పూర్తిగా న్యాయం చేస్తామని, ఇప్పటికే చాలా ఆలస్యమయ్యాయని, పనులు వెంటనే చేపట్టాలని చైర్పర్సన్ కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏమ్. దస్తగిరి, వాణి మదన్, లోకేష్, శంకర్, రాజేంద్ర, మున్సిపల్ కాంట్రాక్టర్లు ఎస్సీ ప్రభాకర్, రంగనాథ్, చంద్రశేఖర్ బాలాజీ, తౌసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలను ఉపముఖ్యమంత్రి సమానంగా చూస్తారు



విశాలాంధ్ర-ధర్మవరం : ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను సమానంగా చూస్తారని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి తెలిపారు. బుధవారం జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కొందరు తెలంగాణ నాయకులు కోనసీమ గూర్చి అసభ్యంగా మాట్లాడడం అనేది అవాస్తవమని, పూర్తిగా తెలుసుకొని మాట్లాడాలని తెలిపారు. కోనసీమ పచ్చదనం గురించి వారు వివరించారే తప్ప తెలంగాణ ప్రజలను కించపరిచే విధంగా మాట్లాడలేదని స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలి అన్నదే పవన్ లక్ష్యం అని తెలిపారు.. పనిగట్టుకొని బురద జల్లడం ఇకనైనా రాజకీయ నాయకులు మానుకోవాలని వారితో పలికారు. ఆంధ్రప్రదేశ్లో పేర్ని నాని లాంటివారు పవన్ కళ్యాణ్ పై అనవసరమైన విమర్శలు చేయడం మానుకోవాలని, ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేయడం మరిచిపోయారా అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చి ఏపీలో ఎన్నో అభివృద్ధి పనులను నిర్వహించడం జరిగిందని, ప్రతిపక్షాలు అభివృద్ధిని ఓర్వలేకనే బురదజల్లడం ఇకనైనా మానుకోవాలని తెలిపారు.

దివ్యాంగులకు మెటీరియల్స్ పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సాయి భారతి సేవా సమితి మానసిక వికలాంగుల పాఠశాలలో"ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం" సందర్భంగా బుధవారం రిటైర్డ్ కంటి వైద్యాధికారి సంకారపు నర్సింలు దివ్యాంగ విద్యార్థులకు మెటీరియల్స్‌ను పంపిణీ చేశారని నిర్వాహకులు డాక్టర్ సత్య నిర్ధారణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ధర్మవరం స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. దివ్యాంగులను ఆదుకోనేందుకు మెటీరియల్స్‌తో పాటు డ్రై ఫ్రూట్స్ ఇవ్వడం పట్ల డాక్టర్ నరసింహులు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ ఎదగలేని పిల్లల కోసం ఎదిగిన మనసత్వంతో వీరిని అక్కున చేర్చుకున్న ఉపాధ్యాయులకు నా తరఫున ధన్యవాదాలు తెలిపారు. స్వచ్ఛంద సేవా సంస్థలతో చర్చించి వీరికి అవసరమైన సహాయ సహకారాలను ప్రణాళికాబద్ధంగా అందజేస్తామని తెలిపారు. తదుపరి డాక్టర్ సత్య నిర్ధారణ దివ్యాంగుల కోసం ప్రత్యేకమైన గానం"ఎగిరిపోదామా.. పిప్పి అనే గేయాలను ఆలపించిన వైనం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం డాక్టర్ నరసింహులు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ స్వాతి పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 04, డిసెంబరు 2025

దరఖాస్తులను నాణ్యతతో వేగంగా పరిష్కరించాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లాలో భూముల సర్వే సరిహద్దు నిర్ధారణ నిమిత్తం అందే ఎఫ్ లైన్ దరఖాస్తులను నాణ్యతతో వేగంగా పరిష్కరించి ప్రజల సంతృప్త స్థాయి పెరిగేలా బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ మండల సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో భూమి సర్వే సరిహద్దు నిర్ధారణ కొరకు అందిన ఎఫ్ లైన్ దరఖాస్తుల పరిష్కారం పై మండల సర్వేయర్లు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వేయర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నవంబర్ మాసంలో సర్వే సరిహద్దు నిర్ధారణ కొరకు 175 దరఖాస్తులు అందాయని, వాటిలో కొన్ని ఆమోదించగా, నిబంధనలకు అనుగుణంగా లేని వాటిని తిరస్కరించడం జరిగిందన్నారు. ఇంకనూ మిగిలిన వాటిని ఎస్ఎల్ఏ పరిధిలోపు పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, సర్వే శాఖ ఏడి విజయశాంతి, మండల సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్ట్ వర్క్ ప్రదర్శన పరిశీలన

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శాంతినగర్‌లో గల పురపాలక ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ బేస్ లైన్ అసైన్మెంట్ లో భాగంగా ఎంఈఓ రాజేశ్వరి దేవి డైట్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ డైట్ లెక్చరర్ మేరీ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసినటువంటి ప్రాజెక్టు వర్కుల్ని ప్రదర్శించిన తీరు పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రశ్నలను అడిగి వారితో సమాధానాలు కూడా రాబట్టారు. అలాగే మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0విద్యార్థులు యొక్క కృషిని వారు కొనియాడారు. తదుపరి మెగా పిటిఎం ఆహ్వాన పత్రికలను వారు విడుదల చేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జానకి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పోతుకుంట గ్రామంలో ప్రభుత్వ పథకాలపై అవగాహన

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని పోతుకుంట గ్రామంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ ధర్మవరం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా మూడవ రోజు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారి డా. డి. మల్లికార్జున మార్గనిర్దేశంలో వాలంటీర్లు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ఆయుష్మాన్ భారత్, ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, గరీబ్ కల్యాణ్ యోజన, డిజిటల్ ఇండియా, బేటీ బచావో-బేటీ పడావో, స్వచ్ఛ భారత్ వంటి ప్రధాన ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా విచ్చేసిన భారత రాష్ట్రపతి పురస్కార గ్రహీతలు బిసాటి జీవన్ కుమార్ (జల్‌శక్తి మంత్రిత్వశాఖ , మైగవ్ ఇండియా పురస్కార గ్రహీత - ఎలక్ట్రానిక్స్ , సమాచార సాంకేతిక మంత్రిత్వశాఖ), మారుతి ప్రసాద్ (భారత రాష్ట్రపతి పురస్కార గ్రహీత - జల్‌శక్తి మంత్రిత్వశాఖ), బాలసుందరి(ధర్మవరం న్యాయవాది) డాక్టర్ ఉమా మహేశ్వరి గారు (ధర్మవరం వైద్యురాలు) వాలంటీర్ల సేవా కార్యక్రమాన్ని అభినందించి, ప్రజల్లో అవగాహన పెంపులో యువత చూపుతున్న నిబద్ధతను ప్రశంసించారు. వాలంటీర్ల కృషికి గ్రామ ప్రజలు అందించిన సహకారంతో మూడవ రోజు అవగాహన కార్యక్రమం సజావుగా, సార్థకంగా పూర్తయింది. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎల్పికేపురంలో గల భవిత సెంటర్ నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులను గౌరవపూర్వకంగా పలకరించడం, వారిని ఉత్తేజపరచడం లాంటివి చేయాలని తెలిపారు. నేటి కాలంలో అందరితోపాటు దివ్యాంగులు కూడా సమానమైన పోటీలో ఉండడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. తదుపరి భవిత సెంటర్లోని దివ్యాంగులకు ప్రోత్సాహక బహుమతులను అందరికీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా లెవెల్ పారా ఒలంపిక్ గేమ్స్‌లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులు, తల్లిదండ్రులు, భవిత సెంటర్ టీచర్లు శ్రీలత, సరస్వతి, మల్లికార్జున, హెడ్మాస్టర్ నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

రైతన్న మీకోసం వర్క్ షాప్ నిర్వహణ

విశాలాంధ్ర-ధర్మవరం: మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో రైతన్న మీకోసం వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది అని మండల వ్యవసాయాధికారి ముస్తఫా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిగిచెర్ల గ్రామంలోని రైతన్న మీకోసం వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అన్నారు. గత వారంలో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమానికి కొనసాగింపుగా ఈ వర్క్ షాప్ నిర్వహించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందజేయుచున్న వివిధ పథకాల గురించి రైతులకు తెలియజేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రాఘవరెడ్డి ,గ్రామ రైతులు, గ్రామ ఉద్యాన సహాయాలురాలు శిరీష, పశు సంవర్ధక సహాయకులు ప్రభాకర్, సచివాలయ సిబ్బంది ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్‌పై అవగాహన

విశాలాంధ్ర-గాండ్లపెంట: చెరువుముందర తాండలో స్క్రబ్ టైఫస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిగ్గర్స్ కాటుతో వ్యాధి సోకుతుందని, ఓరియెంటియా సుత్సుగాముషి బ్యాక్టీరియా వల్ల ఉత్పన్నమవుతుందని అధికారులు తెలిపారు. పంట పొలాలు, పొదలు, పచ్చిక బయళ్లలో నల్లులు ఎక్కువగా ఉండటంతో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పొడవాటి దుస్తులు, బూట్లు ధరించడం, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత ద్వారా వ్యాధిని అరికట్టవచ్చని చెప్పారు. ఆరోగ్య అధికారి నగేష్, డై.హెచ్ఈఓ విజయ్‌కుమార్, ఎంఎల్‌హెచ్పీ రాజేశ్వరి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

విశాలాంధ్ర-కొత్తచెరువు: లేపాక్షి మండలం చోళ సముద్రం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సుధారాణి, నాడు నేడు క్రింద మంజూరైన నిధులను భారీ ఎత్తున దుర్వినియోగానికి పాల్పడిందని ఆమె పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని. పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర, యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కుమార్ తెలిపారు. కొత్తచెరువులోని డీఈవో కార్యాలయంలో బుధవారం డిఈఓ జి కృష్ణప్పకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు నేడు పథకం కింద పాఠశాలకు మంజూరు అయిన నిధులను ఉపయోగించుకోకుండా వాటిని పక్కదారికి మళ్ళించారన్నారు ఫేస్ వన్ , ఫేస్టు 2 ,క్రింద 44 లక్షల 29వేల 630 రూపాయలు మంజూరు కాగా. 10లక్షల మాత్రమే పాఠశాల అభివృద్ధికి ఖర్చు చేశారన్నారు. మిగిలిన వాటిని ఆమె సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకుందన్నారు ఇంత పెద్ద అవినీతి జరిగినందున తక్షణమే ఆమెపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు హరి, దామోదర్ రెడ్డి, గురు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చేతుల మీదుగా పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: పోస్టల్ డిపార్ట్మెంట్ ముద్రించిన అయోధ్య శ్రీరామ మందిరానికి సంబంధించిన ప్రత్యేక పుస్తకాన్ని బుధవారం ఎమ్మెల్యే సురేంద్రబాబు చేతుల మీదుగా ఆవిష్కరించి, స్మారకంగా బహూకరించారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోస్టల్ డిపార్ట్మెంట్ సూపరింటెండెంట్ కోనేటి అమరనాథ్, ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రామ్మోహన్‌రెడ్డి, పోస్టుమాస్టర్ పద్మావతి తదితర అధికారులు పాల్గొన్నారు. మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రైతులు బ్యాంకు పాసుబుక్ కాపీ తెచ్చుకోండి

విశాలాంధ్ర - హిందూపురం : రైతులందరూ వచ్చే నెల జనవరి నుండి ప్రతి పట్టు గూళ్ల మార్కెట్ లలో, ఈ పేమెంట్ విధానం అమలులో రానుంది. (అనగా మార్కెట్ లో జరిపిన పట్టుగూళ్ల లావాదేవీలకు సంబంధించిన నగదు ను నేరుగా రైతులకు బ్యాంకు ఖాతా లకు వేయబడుని) రైతులందరు తమ బ్యాంకు పాసుబుక్ కాపీ ను తమ వెంట తెచ్చుకొని, మార్కెట్ లోని వివరాలతో సరిచేసుకోవలెనని, హిందూపురం ప్రభుత్వ పట్టుగూళ్ల మార్కెట్ అధికారి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-నల్లమాడ: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమ ంలో ఎమ్మెల్లెతో పాటు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్‌లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఎమ్మెల్లె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి ఏటా రూ.20వేలు మంజూరులో భాగం గా ఇప్పటికే రెండు విడుదలగా 46లక్షల 85వేల మంది రైతులకు 6,310 కోట్లు వారి ఖాతాల్లో జమ అయిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని పండుగ చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని చేపట్టి పంచ సూత్రాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతులు నీటిని పొదుపుగా వాడుకొని బంగారు పంటలు పండించుకోవాలని సూచించారు. రైతుల సమస్యల పై అద్భుతంగా మాట్లాడిన దొన్నికోటకు చెందిన రైతు కేశవరెడ్డి, మహిళ రైతు వనజను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కలెక్టర్ శ్యాంప్రసాద్ ప్రత్యేకంగా అభినందించి వారిని శాలువాతో ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ రాష్ట్ర డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, సర్పంచ్ భారతి , సింగిల్ విండో అధ్యక్షులు రమణారెడ్డి ,మండల టిడిపి కన్వీనర్ శివశంకర్, జోనల్ టిడిపి ఇన్చార్జ్ ఎల్ఐసి నర్సింహులు, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ కుమార్ రెడ్డి ,జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్ పశుసంవర్ధక అధికారి సుబదాస్ , ఉద్యానవనధికారి చంద్రశేఖర్, నవీన్, ఏపీఎంఐపి అధికారి సుదర్శన్ సిరికల్చర్, తహసిల్దార్ మనోజ్ కుమార్ ఎంపీడీవో శ్రీనివాసులు, ఇతర శాఖల అధికారులు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బస్సులు లేక ప్రజలు కష్టాలు

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్లు మండలం నుండి బళ్లారి, కళ్యాణదుర్గం హిందూపురం పావుగడ, అనంతపురం తదితర పట్టణాలకు వెళ్లాలంటే ప్రజలు రెండు మూడు బస్సులు మారుతూ నానా ఇబ్బందులు పడుతున్నారు. కనేకల్ నుండి పై పట్టణాలకు డైరెక్ట్ గా బస్సు లేనందున ప్రజలు అనంతపురం పోవాలంటే ఉరవకొండ మీదుగా బస్సు మారి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది అలాగే బళ్లారికి వెళ్లాలంటే ఆటోలో కనేకల్ క్రాస్ దిగి కనేకల్ క్రాసులో బస్సు కోసం గంటల తరబడి వేచి ఉండి బళ్లారికి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది, కనేకల్ పట్టణంలో అనంతపురం, గుంటకల్, కళ్యాణదుర్గం, హిందూపురం, మడకశిర, బళ్లారి, చెలికేరా, బెంగుళూరు ప్రతిరోజు వచ్చేవి పోయేవి 2025 సంవత్సరములో ఇక్కడి నుంచి బస్సులు కనబడకుండా పోయాయి. ఇదే విషయం కళ్యాణ్ దుర్గం ఆర్ ఎం డిపో మేనేజర్ ని అడగగా వివరణ అడగగా కళ్యాణ్ దుర్గం నుంచి కనేకల్ కు రావుటకు బస్సులకు జనాలు బస్సులో లేరని ప్యాసింజర్లు లేరని కలెక్షన్లు లేవని చెప్పారు కానీ కళ్యాణదుర్గం నుండి డైరెక్ట్ గా బళ్లారి కి మాత్రం నడుపుతున్నారు. కనేకల్ క్రాస్ మీదుగా వెళుతున్న బళ్లారి బస్సులను కనేకల్ గ్రామంలో ఇది వరకు వచ్చేటివి ఇప్పుడు అవి కూడా రాకుండా అయిపోయాయి, ప్రజలు ఇక బస్సులు కనేకల్ గ్రామంలోకి రావడం లేదని తెలిసి కింద మీద పడి బళ్లారికి వెళ్లేవారు, కళ్యాణదుర్గం కు వెళ్లేవారు, ఇంకా అనంతపురం వెళ్లే వారైతే ఇంక చెప్పే అవసరం లేదు కనేకల్ నుంచి ఉరికొండకు వెళ్లి ఉరుకొండ నుంచి అనంతపురంకు కనేకల్ నుంచి కళ్యాణ్ దుర్గం నుంచి అనంతపురంకి వెళ్ళవలసి వస్తుంది ఇంకా హిందూపురంలో అయితే కనేకల్ నుంచి క్రాస్ కి వెళ్లి క్రాస్ నుంచి కళ్యాణదుర్గం వెళ్లి హిందూపురం కి వెళ్ళవలసి వస్తుంది, ఇంకా బెంగళూరు బస్సులు అయితే శశి మిరా కనేకల్ గ్రామం రానురాను బస్సు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు చెబుతున్నారు, గత 20 సంవత్సరాల నుండి ఈ కనేకల్ మండలానికి ఆర్టిసి గ్రహణం పట్టిందని ప్రజలు ఆవేదన వ్యక్తపరిచారు. ఆర్టీసీ అధికారులు ప్రజా ప్రతినిధులు మాత్రం ప్రజల రవాణా వ్యవస్థను పట్టించుకోకుండా అడపా దడప బస్సులు నడుపుతూ ప్రజలను ఇబ్బంది పాలు చేస్తున్నారని ప్రజల బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

పాల్తూరులో మిరప పొలాలు పరిశీలన

విశాలాంధ్ర - విడపనకల్లు: ఈరోజు పాల్తూరు గ్రామంలో డిఎచ్ఓ ఉమాదేవి మిరప పొలాలను పరిశీలించి రైతులకు ఎండు తెగులు పైన తగిన సూచనలు సలహాలు అందించారు. ముఖ్యంగా కాలువ నీరు, సాళ్లలో పారడం వలన మొక్కకు మొక్కకు వ్యాపిస్తుందని తెలిపారు. ఫారం పాండ్స్ తవ్వించుకొని డ్రిప్పు సౌకర్యంతో పంట సాగు చేస్తే ఈ యొక్క ఎండు తెగులు ఉధృతిని తగ్గించుకోవచ్చని తెలపడం జరిగినది. అదేవిధంగా బ్యాక్టీరియా వ్యాధులు వచ్చినట్లయితే కాపర్ ఆక్సిడెంట్ క్లోరైడ్ మూడు గ్రాములు లీటర్ నీటికి కలుపుకొని మొక్కలు మొదలలో పిచికారి చేసినట్లయితే ఉధృతి తగ్గుతుందని తెలిపారు. అదే విధంగా రైతన్న మీకోసం కార్యక్రమంలో ఉండబండ గ్రామంలో పాల్గొని సీఎం సార్ ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులతో కలిసి వీక్షించారు, రైతులకు మిరప సాగుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు యుగేందర్, ఏవో పెన్నయ్య, హెచ్ఓ యామిని, విహెచ్ఎ చిక్కన్న, కుల్లాయ్ నాయక్, మీనాక్షి, రైతులు మొదలగువారు పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోగా కె.సరిత బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-శెట్టూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవోగా శ్రీమతి కె.సరిత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇక్కడ పోస్టింగ్‌ను అందుకున్నారు గతంలో మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ పనిచే స్తున్న కె.సరిత జీఎస్‌ఈడబ్ల్యూఎస్ (సచివాలయ పర్యవేక్షణ) డిప్యూటీ ఎంపీడీవో ప్రమోషన్ లభించింది సుదీర్ఘ అనుభవం కలిగిన అధికారిగా స్థానిక పరిపాలనను మరింత మెరుగుపరుస్తారని అధికారులు,ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలందరికీ చేరేలా చూస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జిలాన్ భాష, డిప్యూటీ ఎంపీడీవో రఘు రామారావు, టైపిస్ట్ మెర్సీ ఫ్లోరెన్స్ జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్ కార్యాలయ సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపారు.

ఉత్తమ సేవలకు పదోన్నతి



విశాలాంధ్ర-రాప్తాడు: పంచాయతీరాజ్ విభాగంలో 1995లో జూనియర్ అసిస్టెంటుగా చేరి ప్రస్తుతం సీనియర్ అసిస్టెంట్‌గా రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో ఉత్తమ సేవలు అందిస్తున్న కె.అచ్యుతానంద బాబుకు ప్రభుత్వం జి.ఎస్.డబ్ల్యూ .ఎస్. డిప్యూటీ ఎంపీడీఓగా పదోన్నతి కల్పిం చింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ బి.విజయలక్ష్మి,డిప్యూటీ ఎంపీడీఓ అశోక్ బాబు, ఏఓ భానురేఖ, ఏపీఓ సావిత్రి,కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించి అభినందించారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని ఆర్ఎస్కే కార్యాలయంలో బుధవారం ఏవో ఆంజనేయులు ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథి ఏడిఏ రవి మాట్లాడుతూ రైతు సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమం చేపట్టిందన్నారు. పంటల నిర్వహణ, ఎరువుల సరైన వినియోగం, పురుగుమందుల నియంత్రణ, మట్టి ఆరోగ్య పరీక్ష, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా రైతన్న మీకోసం కార్యక్రమం

విశాలాంధ్ర - నార్పల: రైతు సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకంగా రైతన్న మీకోసం కార్యక్రమం వెలుగు కార్యక్రమం ప్రత్యేక శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ శిబిరంలో వ్యవసాయ శాఖతో పాటు పశుసంవర్ధక శాఖ అధికారులు కూడా పాల్గొని రైతులకు మరియు పశుపాలకులకు ఉపయోగకరమైన సూచనలు అందించారు. పెద్ద ఎత్తున రైతులు పశుపాలకులు పాల్గొనారు.

రైతన్నా మీకోసం కార్యచరణ గ్రామసభ

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని కిరీకెర రైతు సేవా కేంద్రం పరిధిలో గల మిట్టమీదపల్లి గ్రామం నందు రైతన్న మీకోసం కార్యచరణ గ్రామసభ, శాసనసభ్యులు లెజెండ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు బుధవారం ముఖ్యఅతిథిగా, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. హిందూపురం ఏడిఏ. కృష్ణయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వత్ నారాయణ రెడ్డి, మండల కన్వీనర్ రాము, సింగల్ విండో చైర్మన్ శంకరప్ప, వాల్మీకి సంఘం రాష్ట్ర డైరెక్టర్ఆనంద్,చెరువు సంఘం ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

సబ్సిడీ విత్తన ఉల్లవలను పంపిణీ చేయాలి

విశాలాంధ్ర- ముదిగుబ్బ: రైతులకు రాయితీ (సబ్సిడీ) విత్తన ఉల్లవలను తక్షణమే పంపిణీ చేయాలని సిపిఐ ముదిగుబ్బ మండల కార్యదర్శి చర్ల శ్రీనివాసులు ప్రభుత్వం వద్ద డిమాండ్ చేశారు. బుధవారం ముదిగుబ్బలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రబీ సీజన్ ప్రారంభమై సాగు పనులు మొదలయ్యే దశలో రైతులు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. మండలాలకు సరఫరా చేసిన ఉల్లవ విత్తనాలను రైతన్న మీకోసం కార్యక్రమం పేరిట ఆలస్యం చేయకుండా వెంటనే రైతులకు అందించాల్సిన అవసరం ఉందని శ్రీనివాసులు స్పష్టం చేశారు.

ఘనంగా వికలాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండల కేంద్రంలోని నెంబర్ 4 ప్రాథమిక పాఠశాల ఆవరణములోని భవిత కేంద్రం లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి కాశప్ప హాజరై మాట్లాడుతూ సమాజంలో విభిన్న ప్రతిభావంతులు వారికి ఇష్టమైన రంగాలలో ఇప్పుడు రాణిస్తూ, తమ కాళ్ళ పైన వారు నిలబడి తల్లిదండ్రులకు చేయూతనిస్తున్నారని, వికలాం గుల పిల్లల పేర్లను తప్పకుండా భవిత సెంటర్లో నమోదు చేయాలని చెప్పారు.

గుత్తిలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-గుత్తి: డీజిల్ ఎలక్ట్రికల్ లోకో షెడ్ 62వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏడిఎంఈ జాన్ సాబ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ డిఎంఈ రమేష్, ఎస్ఎస్సి జనరల్ మెకానికల్ శ్రీనివాస్, ఎస్ఎస్సి జనరల్ ఎలక్ట్రికల్ గోవిందరాజులు, అనంతపురం ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ పూజిత సిబ్బంది కార్మిక సంఘ ప్రతినిధులు కార్మికులు పాల్గొన్నారు.

వైసీపీ నుండి బిజెపిలోకి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం మండలంలోని వైసీపీ నాయకులు బుధవారం విజయవాడలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు గుడిసెలపల్లి రాళ్ల తిమ్మారెడ్డి బిజెపి తీర్థం పుచ్చుకున్నారు నలుగురు సర్పంచులు ఇద్దరు ఎంపీటీసీలు అల్పనగుడి ఎంపిటిసి పవిత్ర వన్నూరు స్వామి సర్పంచ్ జాజర కల్ శ్రీనివాస్ రెడ్డి ఓబులాపురం సర్పంచ్ మల్లికార్జున పులికల్లు సర్పంచ్ పుష్పవతి అనిత ఉమేష్ గౌడ జాజర కల్ వెంకటేష్ రెడ్డి తదితర 42 మంది బిజెపి కండువా వేసుకొని పార్టీలో చేరారు.

ఉపాధ్యాయ సమస్యల స్వీకరణ

విశాలాంధ్ర-యాడికి: మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సమస్యల స్వీకరణ కార్యక్రమం బుధవారం జరిగింది. రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఎనిమిదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పి.ఆర్.సి అమలుకు వెంటనే కమిటీ ఏర్పాటుతో పాటు 30% ఐఆర్, కొత్తగా ఒక డీఏ ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.10వ తరగతి 100 రోజుల ప్రణాళికలో సెలవుల సమయంలో ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని, రిటైర్డ్ ఉపాధ్యాయుల బకాయిలు సకాలంలో చెల్లించాలని సూచించారు. ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నూర్ మహమ్మ ద్,రామంజి, జయప్రసాదరావు, నబి రసూల్, రవికుమార్, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

రైతన్న-మీకోసం కార్యాచరణ ప్రణాళికపై గ్రామసభలు

విశాలాంధ్ర - నంబులపూలకుంట: మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో మండల పర్యవేక్షణ అధికారుల ఆధ్వర్యంలో రైతన్న-మీకోసం కార్యక్రమం భాగంగా గ్రామసభలు నిర్వహించారు. గ్రామసభల్లో ముఖ్యమంత్రి ప్రతిపాదించిన ఐదు పంచసూత్రాలు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత వ్యవసాయం, వ్యవసాయ సాంకేతికత,ఆహార ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అంశాలపై రైతులకు వివరించారు. "రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం" అనే నినాదంతో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల ద్వారా ప్రభుత్వం పెట్టుబడి సహాయం అందిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మండల పర్యవేక్షణ అధికారులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది, ప్రగతిశీల రైతులు, ఎఫ్‌పిఓలు, ఎస్‌హెచ్‌జీలు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

రైతన్న మీ కోసం కార్యక్రమం విజయవంతం

విశాలాంధ్ర-తాడిమర్రి: విశాలాంధ్ర వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చే లక్ష్యంతో, మండల పరిధిలోని 10 రైతు సేవా కేంద్రాల్లో "రైతన్న మీ కోసం" ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో రైతులు వ్యవసాయంలో ఎదుర్కొంటున్న సమస్యలు, లాభసాటిగా సాగు చేసేందుకు పాటించాల్సిన మెలకువలు, మరియు ఆధునిక సాంకేతిక విధానాలపై లోతుగా చర్చించారు. ఈ కార్యక్రమం మండలంలోని రైతులకు వ్యవసాయంలో నూతన ఉత్తేజాన్ని, స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించడంలో కీలకపాత్ర పోషించిందని అధికారులు, రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

రైతు సేవాకేంద్రాల్లో కార్యాచరణ ప్రణాళిక సమావేశం

విశాలాంధ్ర - అగళి : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అగళి మండలం లోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో బుధవారం వ్యవసాయ, దాని అనుబంధ శాఖల అధికారులు రైతన్నా మీ కోసం కార్యక్రమంలో భాగంగా రైతు సేవా కేంద్ర స్థాయి కార్యాచరణ ప్రణాళిక సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గత రబీ, ఖరీఫ్ సీజన్‌లకి సంబంధించి రైతులు పండించే పంటలు వారి సలహాలు సూచనలు తీసుకొని ప్రస్తుత రబీ, రాబోయే ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి రైతులు ఏ పంటలకి అయితే డిమాండ్ ఉంటుందో ఆ పంటల సాగు లో ఉండే ఆధునిక వ్యవసాయ యాజమాన్య పద్ధతులు పాటిస్తూ పంటల సాగు చేపట్టాలని సూచించారు. తహసీల్దార్ సుబ్బారావు, ఎపిఓ మంజునాథ్, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు రమేష్,మాజీ మండల ప్రధాన కార్యదర్శి జయప్ప, ఇనగాలూరులో సింగల్ విండో అధ్యక్షులు కుమార్ స్వామి,మాజీ ఎంపీపీ నరసింహప్ప,బిసి సెల్ నాయకులు నందకుమార్,రైతులు ప్రజాప్రతినిధులు,మండల స్థాయి అధికారులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా అహ్మద్ రెహమాన్

విశాలాంధ్ర- గుడిబండ : గుడిబండ మండలం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విధులు నిర్వహిస్తున్న గంగాధర్ అగలి మండల ఎంపీడీవోగా పదోన్నతి పొంది బదిలిపై వెళ్లారు. రోళ్ల మండల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా అహ్మద్ రెహమాన్ విధులు నిర్వహిస్తూ బదులులో భాగంగా గుడిబండ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తానని తెలిపారు.

వికలాంగుల ఐకమత్యమే బలం

విశాలాంధ్ర-పామిడి: పామిడి మండలంలోని విశాల ఫెర్రర్ వికలాంగుల మండల సమైక్య భవన్‌లో వికలాంగుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల వికలాంగుల సంఘం అధ్యక్షుడు కేశవాచారి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రతి వికలాంగుడు వృత్తిపరంగా ఎదగాలని సూచించారు.వికలాంగులు అంటే శారీరక లోపం మాత్రమే, మనసుకు కాదు. సమాజంలో కొందరు ఇంకా వికలాంగులను తక్కువగా చూసే పరిస్థితి ఉన్నా, ఐకమత్యంతో ముందుకు సాగితే ప్రతి వికలాంగుడు సమానంగా జీవించగలడు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నిలురు సుధాకర్ రెడ్డి, సెక్రటరీ వడ్ల సర్వేష్, మాజీ అధ్యక్షుడు బందే సాబ్, నరసింహులు, మల్లి, కండ్లపల్లి ఆదినారాయణ, ఓం ప్రకాష్, కొండాపురం ఓబుళపతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబయ్య స్వామి గంధం మహోత్సవం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణం నందు వెలసినటువంటి మతసామరస్యానికి ప్రత్యేక అయినటువంటి శ్రీ బాబయ్య స్వామి ఊరాఫ్ హజరత్ బాబా ఫక్రుద్దీన్ 753 గంధవ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ పాషా సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ముతవల్లి మరియు వంశపారంపర్య ముతవల్లి తాజ్ బాబా ఆయన కుమారుడు గంధ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి గంధాన్ని సమర్పించారు. ఈ గంధం కార్యక్రమంలో ఈ బాబయ్య స్వామి ప్రత్యేకత ఈ ఉరుసు ఉత్సవాలలో అన్ని కులాల వారు మతాలవారు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. సందన్ మహల్‌లో సర్వమత సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవుడు ఒక్కడేనని అందరినీ దేవుడు కాపాడ్డానికి ఏ కులంలో ఏ మతంలో కొలిచిన కొలిచిన దేవుడు ఒక్కడేనని అనేకమంది వక్తలు అనేకమంది వ్యక్తులు కొనియాడారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-కొత్తచెరువు: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని. వ్యవసాయ అధికారి సతీష్ బాబు, సింగిల్ విండ అధ్యక్షులు హరిప్రసాద్, తెలిపారు. మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో రైతన్న మీకోసం వర్క్ షాప్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నాగిరెడ్డిపల్లి రైతు సేవ కేంద్రంలో వారు పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందేశాన్ని తిలకించారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రైతులకు ఆదాయాన్ని ఏ విధంగా పెంచుకోవాలని పలు మెలకువలు సూచించారు వ్యవసాయ అనుబంధ రంగాలలో రైతులకు అందిస్తున్న పథకాల గురించి తెలియజేశారు. కావున రైతులు తగిన మెలకువలు పాటించి పంటలు వేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ సునీత, ఎంపీ ఓ భాగ్యమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-బొమ్మనహళ్: 2025-26 విద్యా సంవత్సరానికి అకడమిక్ ఇన్స్ట్రక్టర్ల నియామకానికి అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్లు ఎంఈఓ 2మల్లికార్జున బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉంతకల్లుజడ్పీ ఉన్నత పాఠశాలలో హిందీపోస్టును భర్తీ చేయనున్నట్లు చెప్పారు. అర్హులైన వారు ఈనెల 5వ తేదీలోపు ఎమ్మార్సీలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. హిందీ పోస్టుకు 12,500 వేతనంగా ఇ స్తారన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



విశాలాంధ్ర- పెనుకొండ: పెనుకొండ లోని క్యాంపు కార్యాలయం నందు బుధవారం పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరైన 48 చెక్కుల ను లబ్ధిదారులకు మొత్తం 20లక్షల 19339, రూపాయల చెక్కులను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ లబ్ధిదారులకు అందజేశారు, మంత్రి మాట్లాడుతూ అనారోగ్య బారిన పడి కార్యకర్తలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేస్తున్నా మని వీటి వలన కొంత ఉపశమనం కలుగుతుందని తెలిపారు మంత్రితో పాటుగా లబ్ధిదారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



విశాలాంధ్ర-రొళ్ల: మండలంలోని స్థానిక భవిత కేంద్రం నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ మరియు ప్రధానోపాధ్యాయులు రవికృష్ణ,ఆర్డిటి ఏటిఎల్ ఓబులేసు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం పిల్లలకు బహుమతులు, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యంజారప్ప లతా,చలపతి,ప్రత్యేక ఉపాధ్యాయులు శిరీష,నరేష్ మరియు పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు నీలకంటేశ్వర స్వామి రథోత్సవం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం హి రే హల్ లో నీలకంటేశ్వర స్వామి రథోత్సవం ఘనంగా జరుగును ఈ రథోత్సవానికి చుట్టుపక్కల గ్రామస్తులు వచ్చి స్వామి ఆశీస్సులు పొందాలని ఆర్యవైశ్య స్టేట్ డైరెక్టర్ నాగలి రాజు పిలుపునిచ్చారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర- పెనుకొండ: స్థానిక పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.జయప్ప అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి కళాశాలలో పని చేస్తున్న దివ్యాంగులయైన సీనియర్ అసిస్టెంట్ రామాంజనేయులు, అటెండర్ చెన్నకేశవులను వారు చేస్తున్న సేవలకు గుర్తుగా అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. జయప్ప ప్రసంగిస్తూ దివ్యాంగులు వారి సామర్థ్యానికి మించి ఖచ్చితత్వంతో నిజాయితీగా పనిచేస్తారని కొనియాడారు. కళాశాలలో దాదాపు బోధనేతర సంబంధిత పని మొత్తం వారే చేయడం గర్వకారణం అని తెలిపారు. ఈ సందర్భంగా వారు సంభాషించుకోవడాని ఉపయోగించే భాషను (సైన్ లాంగ్వేజ్) సాధారణ వ్యక్తులు కూడా నేర్చుకొని వారికి తోడ్పడాలని కోరారు. అంతేకాకుండా వారి దైనందిన కార్యకలాపాల్లో ప్రతిఒక్కరూ సహకరించి వారిని సమానత్వంతో చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డా.యశోద రాణి అధ్యాపకులు హరీష్ బాబు, హరిప్రసాద్, రామన్న, చంద్రమోహన్, మారుతి తదితరులు పాల్గొన్నారు.